# "బుద్బుదం"

దివాన్ బహద్దూర్ నరసింగ నాయనిం గారు చదువుకుంటున్న పుస్తకం పైకెత్తి, ఓసారి కిటికీ వైపు చూసి, ఒగ్గేరు; ఏదో చప్పుడు వినిపిస్తోంటే. ఎవరో మేడ మెట్లు ఎక్కుతున్నారు; అడుగుల చప్పుడు సుబ్బన్న అని చెప్తూనే వుంది. దుఃఖం, భయం కలసిన ముఖంతో లోపలికి వస్తూ—

'బాబుగారూ!' అన్నాడు సుబ్బన్న.

'అంత తొందర, అల్లరి చేస్తూ రాక పోతే ఏం ప్రుట్టి మునిగింది' అరిచేడు నరసింగనాయని—

'మన కుక్క జానీని రాజాగారు కాల్చి చంపేసేరండి'

'కాల్చి!' గంతేసినట్టు లేచాడు. ముఖం ఎఱ్ఱబడింది. 'కాల్చి చంపేరా? ఏం, ఎక్కడ వుంది?'

'దెబ్బతో చచ్చిపోయిందండి' సుబ్బన్న తడబడ్డాడు. ఆ మాటల్లో ద్వేషం వున్నా పైకి భావం లేదు. 'జానీని మన చివరి పొలంగట్టున చూచేనండి, రాజావారు పక్షులవేటకని బయలుదేరేరు, రెండు మూడు పొర్లు తుపాకీ గుళ్ళ శబ్దం కూడా విన్నానండి.'

పళ్ళు కొరుక్కున్నాడు నాయని. ప్రియంగా నాలుగు సంవత్సరాలనుండి జానీని పెంచాడు. దాని మృతి దుఃఖం కల్గించి కళ్ళకు నీళ్ళు చిమ్మేయి; క్షణికం. 'చంపేడూ—దీనికి వాణ్ణి చంపేస్తా' జోళ్ళలో కాళ్ళు పెట్టి మెట్లవైపు నడిచేడు నాయని.'

'దెబ్బతీసి తీరాలండి.'

'జానీ ఎక్కడవుంది సుబ్బన్నా?'

"చివరిపొలం గట్టున... ఈపాటికి చచ్చే వుంటుందండి, పాపం జానీ..."

సుబ్బన్నకి తెలుసు. తన యజమానికి జానీ అంటే ఎంత ప్రేమో. ఆనల్లరంగు జూలులో, ముఖంమీద తెల్లమచ్చతో ఎంత అందంగా, హుషారుగా ఉండేదో. యజమానికి ఆక్షణంలో జానీ వెనకటి మంచి రోజులన్నీ జ్ఞాపకం వస్తున్నాయని పూర్తి చెయ్యకుండా ఆగిపోయాడు.

"సుబ్బన్నా! నా తుపాకీ తెచ్చిపెట్టు" నెమ్మదిగా నాయని అన్నాడు. సుబ్బన్న ఉలిక్కిపడ్డాడు అయినా ఆయన ముఖంలో వున్న నిశ్చయత, బాధ చూస్తోంటే ఏం చేస్తాడో తెలిసి భయపడ్డాడు.

'తుపాకీ?'

'ఊ...తుపాకీ అని చెప్పలేదూ'

సుబ్బన్న నిలుచునే ఉన్నాడు; సందిగ్ధంలో: నాయని మాట్లాడకనే, లోపలికి వెళ్లి తుపాకి స్వయంగా తెచ్చుకుని మెట్లు దిగాడు.

సుబ్బన్న ఖంగారుపడ్డాడు. 'ప్రభువు వారు, తుపాకీ ఎందుకండి. తమ చేతి బెత్తాం తీసుకువస్తా. కుక్కని కొట్టినట్టుకొట్టి పరాభవం చేయించండి. తుపాకీ ఎందుకు' నాయని వినలేదు.

**శ్రీ కందుకూరి లింగరాజు**

"జానీని కాల్చేడు. దానికి ప్రతిఫలం ఇప్పుడు పుచ్చుకుంటాడు; రాజా ఎక్కడ వున్నాడు? కాలవగట్టునే ఉంటాడా?" సమాధానం వినకుండానే నాయని వెళ్ళి పోయాడు. సుబ్బన్న భయంతో వణికి పోయి మెట్లమీదనే కూలబడ్డాడు. దూరంగా కందిచేలల్లోంచి యజమాని బూట్సులచప్పుడు వినిపించింది. ఆయన కాలవగట్టుకు వెళ్ళినట్టు అనింది. అక్కడే చివరి పొలం ఉంది. అదే రాజాగారి ఎస్టేటుకు తమ పొలంకు హద్దు. తను లేచివెళ్ళి రాజాగారితో వచ్చే ఆపద గురించి చెప్దామనుకున్నాడు. దాంతో ఆయనను, తన యజమానినికూడా రక్షించినవాడు అవుతాడనుకొన్నాడు...అయినా అది చేతులు దాటినట్టే వుండిపోయింది.

ఆ చేలగట్టున పడి కాలవ చేరుకుని పైకి క్రిందకి చూచి వచ్చే సరికి అరగంట అయ్యింది. దాంతో ఏ ఉద్వేగంతో నాయని బయలుదేరేడో అది చాలావరకు తగ్గింది. తగ్గినా తన కుక్కని కాల్చినందుకు ప్రతీకారం తీసుకోవాలన్న నిశ్చయం సడల లేదు. అరగంటకు ముందుగా రాజావారు కన్పించివుంటే తుపాకీతో కాల్చేసి వుండును. అది నాయనికి తెలుసు. దాంతో అకాలంగా ఉద్భవించే ఉద్వేగాలను తను ఎల్లా చంపుకోలేక బానిస అయ్యేవాడో! అసలు జీవితంలో ఇటువంటి ఉద్వేగాలు ఎలాగ క్రూరతరంగా పరిణమించేవో కూడ గుర్తుకు వచ్చింది.

మొన్నటి యుద్ధంలోకి వెళ్ళినప్పుడు, నిరంతరంగా, వినపడే తుపాకీ మోతలు, చావులు, ఆక్రందనాలు మరచిపోలేదు. వాటి పరిణామం నరాలమీద పడలేదు. యుద్ధంలో బిరుదులుపొంది, ఉద్యోగ పాయదాల్లో ఉండి, పరిస్థితులకు అనుగుణంగా ఉండే నియమాలున్నా, కొన్ని క్షణాలు తన ఉద్వేగాలు తన అదుపాజ్ఞలో లేకుండానే ఉంటున్నాయి.

చివరి పొలంగట్టున జానీని చూచేడు. రక్తం మడుగులో, దీనంగా అరచి చచ్చి పడివుంది. కొన్ని గంటలక్రితం జీవంతో ఉన్నది. ఇప్పుడు నిశ్చేష్టంగా కట్టెలా వున్నది. జానీని జీవితంలో ఎక్కువగా ప్రేమించేడు. ప్రియంగా, సాత్వికంగా ఉన్న దానిజీవితం అంతం అయి, తన జీవితంలోని ఓ సుఖం దొంగిలింపబడింది; క్రూరంగా వేరుచేయబడింది.

రాజావారి ఆ మొద్దుముఖం; ఆ ఏనుగంత మనిషినీ ద్వేషించేటట్టు చేసేది. ఇంకా ఏంచేయించేదో! కాని ఆయన ఈపొలిమేరలు వదలడంతో బ్రతికిపోయాడు. క్షణకాలం రాజాకూడ తనుచేసినపనికి పశ్చాత్తాపపడే వుంటాడనుకున్నాడు.

తిరగడంలో రాజా మేడ దగ్గరకొచ్చేడు. ఓ వందగజాలదూరంలో, ఆకుపచ్చరంగుతో అది క్రూరంగా నించుని, పండిన పంటల్ని కైమాచేస్తానన్నట్టుఉంది. నాయనికి అక్కడికి వెళ్ళి ముఖాముఖీ మాట్లాడదామా అన్న కోర్కె కలిగింది. అది నిర్ణయం కావడంలేదు. వెళితే, వీటితో ఏవో కొన్ని మాటలు, తర్వాత కొట్టుకోవడం, సమాప్తి అవుతుందని తెలుసు. అది వివిధంగా

ఉపాయకారో తెలియడంలేదు. రాజా ఏ విధంగా తన్ని గాయపరచేడో, అతన్ని అల్లాగే గాయపరచాలి అతను బాధ పడుతూ, నరకంలో జీవితాంతం మరచి పోకుండా ఉండేటట్లు చెయ్యాలి.

వెనక్కు తిరిగాడు; ద్వేషం జుగుప్సా కలిగాయి ఇదివరకు జానీవచ్చి కోళ్ళని, బాతుల్ని అల్లరిచేస్తూందని రాజా చెప్పేదు తాను పట్టించుకోలేదు. చిన్న చిన్న వాటి కొరకు, జానీని చంపేటందుకు తయారయే మనిషి ప్రవృత్తి అర్థమవటంలేదు విజ్ఞానం తెలియని జంతువుని చంపడంలో ఉన్న మూర్ఖత్వం, అనూహ్యంగా ఉంది. జీవహింస చేసేవాళ్ళమీద ప్రభుత్వం ఏవిధమైన ఆంక్ష ఉంచలేదు కాబోలు. జంతువుల్ని క్రూరంగా గొలుసులతో కట్టి, హింసించి, వాటి స్వాతంత్ర్యాన్ని అరికట్టడం ఎంత నీచమో వాళ్ళు ఊహించుకోరు కాబోలు అనుకొన్నాడు.

తను పొలాల్లోకి వచ్చేటప్పటికి సుబ్బన్న ఎదురయ్యాడు. యజమాని ముఖంలో ఏదైనా చూడగలనేమోఅని అనుకున్నాడు; కాని నిరాశచెందాడు.

"రాజా కన్పించలేదు" నెమ్మదిగా అన్నాడు నాయని. సుబ్బన్న తేలికపడి నిట్టూర్చాడు యజమాని ఉద్వేగం తగ్గినందుకు వెంకటేశ్వరుడుకి దణ్ణం పెట్టుకుని సంతోషించాడు

"వాడు వట్టి మూర్ఖుడండి, పిరికిపంద" నవ్వాడు నాయని.

సంధ్య చీకట్లో పొలాలగట్టున నడిచి, ఇల్లు చేరబోయేరు

"వెఱ్రికోపంలో మనుష్యులకు ఒళ్ళే తెలియదండి. వాడి తప్పు తెలిసి పశ్చాత్తాప పడుతూ ఉంటాడండి వాడి బ్రతుకే అంత అల్లా జీవిస్తాడు"

"వాడి దృష్టిలో జానీ బ్రతకటం మంచిది కాదు కాబోలు"

ఇద్దరూ మౌనంగా అడుగులు వేసేరు చేల్లోంచి

ఆరాత్రి నాయని ఆరబయటే కూర్చుని, వచ్చిపొయ్యే చిన్న చిన్న మబ్బుల్ని మిణుకుమనే నక్షత్రాలను చూస్తూ, తోటల్లోంచి వచ్చే కీచురాయి శబ్దాలను వింటున్నాడు. సాధారణంగా రోజూ రాత్రి పదిగంటలు కాకపూర్వమే నిద్రపోయేవాడు ఈరాత్రి పదకొండు దాటినామే, నిద్ర రావటమే లేనట్టుంది

రోజూ రాత్రిళ్లలో జానీ పాదాలదగ్గిర కూర్చుంటే దాని తల, ఒళ్ళు దువ్వి ఒకటి రెండుసార్లు ముద్దెట్టుకొనేవాడు. దాని పక్కొ వరండాలో తన పక్కగా వేయించేవాడు ఈరాత్రి సుబ్బన్న వేయనేలేదు.



★ గోపిక ★

శ్రీ ఎ. వి. ఎస్. ఆర్. జోస్యులుగారు తయారుచేసిన లినోకట్ చిత్రం.

రోజూదాన్ని విద్రపుచ్చే అలవాటు పోలేదు అతని జీవితంలో సుఖంగా మిగిలి పోయింది ఈ ఒక్క లోలపాటే అది కూడా విధి లాక్కుంది జానీ ఇప్పుడు కాలువకు ప్రక్కగానే, జీవితాంత సమాధికట్టుకుని ఉంది

డాబాచివరికి లేచి వెళ్లేడు. ఒంపులు తిరిగిన కాలువ నిశ్చింతగా ప్రవహిస్తోంది. తూర్పు దిక్కున వర్షం వచ్చేటట్టుగావుంది. నల్లమేఘాలు పరిగెడుతున్నై. వాటిని చూస్తుంటే ఇంత ప్రపంచంలో ఎంతభీకరమైన ఒంటరితనంలో తాను ఉన్నాడో అతనికి తట్టింది. మొట్ట మొదటగా కొడుకు, తర్వాత భార్య, ఇప్పుడు జానీ వెళ్లిపోయారు నిర్దయగా.

రాజావారిని చాలాకాలంనుండి చూస్తూనే యున్నాడు. జమీందారి పాయదాలో చేసే దురాగతాలు, పైకి చెప్పే తేనె

# ★ "బుద్బుదం" ★

కబుర్లు, వారిని ద్వేషించేటట్టే చేశాయి. జ్ఞాపకం ఉన్నంతవరకు ఒకళ్ళకు సహాయం చేసినట్టు, హింసించకుండా వదిలిపెట్టినట్టు వినలేదు. అప్పుడప్పుడు నౌకర్లు అతను తప్పతాగి పెళ్ళాన్ని కొట్టేవాడని, అందుకే ఆవిడ వదలి పారిపోయిందని వినేవాడు. కాని అంతవరకు విన్నది నిజమా అన్నది కనుక్కోలేదు.

నిజంగా ఆలోచిస్తే రాజా ఇంట్లో ఎలా వున్నా అది తనకు అక్కరలేని విషయం. పెళ్ళాన్ని కొట్టడం, నౌకర్లని తిట్టటం......ఎవరి స్వగృహవిషయాలల్లో వారికి స్వాతంత్ర్యం ఉంది. ఇప్పుడు నిజంగా రాజా చర్యలన్నీ జ్ఞాపకం వచ్చాయి; జానీని చంపడంతో వాటితో అవసరం ఎక్కువ అయింది. ఇంకో వ్యక్తే జానీని చంపివుంటే ఈపాటికి క్షమాపణ చెప్పకునేవాడే. కాని రాజాకి మాత్రం అది చిట్టాలోలేని కాతా. మాట్లాడకుండా త్రాగి నిద్రపోతూవుంటాడు, ఇది భావనే.

రోజూ రాత్రి పుచ్చుకునేటట్టే ఓగాసు బీర్ త్రాగేందుకు దిగేడు. అలమారలో నుండి సీసా తీసి త్రాగేడు. వెనక్కు వస్తున్నప్పుడు టేబిలుమీద ఉత్తరం కన్పించింది. సాధారణంగా ఎక్కడ పెడతారో అక్కడే అది వుంది. బహుశః ఏ నౌకరో తెచ్చి, ఈ సమయంలో లేపడానికి భయపడి, అక్కడ పెట్టివుంటాడనుకొన్నాడు. కవరు తిరగవేసి చూసేడు. దానిమీద ముద్రగాని, బిళ్ళలుగాని లేనేలేవు. చింపేడు.

శ్రీ నాయనింగారికి...

మీ జానీ వచ్చి, నా కోళ్ళను, బాతుల్ని చెదరగొట్టి అల్లరిచేయటంగురించి ఇదివరలో చాలాసార్లు మిమ్మల్ని హెచ్చరించాను. కాని మీరు వినలేదు. పైగా 'అంతగా ఉండలేకపోతే, నీ ఆస్తిని అమ్మివేసి ఇంకోచోటికి లేచిపొమ్మని కబురు పంపేరు. ఇవ్వాళ మీ జాని అల్లరి చేస్తూంటే నేను తుపాకీతో కాల్చి చంపేసేను. ఈ సందర్భంలో ఒక్క ముక్క చెప్పాలి. మీకు ఇంకో కుక్కను తీసుకొని రావాలనివుంటే దానిని అదుపాజ్ఞల్లో పెట్టుకోవడం నేర్చుకోండి. లేనియెడల దానిని కూడ నిర్దాక్షిణ్యంగా చంపడానికి వెనుతీయను. పైగా ఓ తుపాకి పుచ్చుకొని నా కొరకు వెదకటం ప్రారంభించారటగా! అల్లాంటివార్త మరొకసారి నాకు తెలిసిందా - నేను పోలీసుకు రిపోర్టు చెయ్యవలసి వుంటుంది.

గ్రహించవలెను.

.....................

రాజావారి ప్రవృత్తికి అనుగుణంగానే, కొంకెగీతల సంతకంతో ఆఖరు అయ్యింది. నాయునికి ఒళ్లు సలసలా ఉడికింది. ఉత్తరాన్ని అక్కడే వుంచి, సాధారణంగా ఉపయోగించుకొనే రివాల్వరు తీసి, జోళ్లు వేసుకొని బయటకు వచ్చాడు.

కొద్ది క్షణాల్లో పొలాలకు అడ్డుపడ్డాడు. అతని ముఖం, రక్తం కళ్లచూడాలనే పట్టుదలతోనే బిగుసుకుపోయింది. దారిలో చెట్లను తప్పించుకుంటూ, రాజావారి మేడ దగ్గరకు బయలుదేరేడు. కాలువగట్టున వచ్చేసరికి ఎత్తుగావున్న జానీగోరీ కన్పించింది. నాయని క్షణం ఆగి—

"జానీ! మళ్ళీ రాజా జీవితంలో ఇంకో కుక్కని కాల్చడు. దేవుడు రక్షించుగాక" నెమ్మదిగా అని, గట్టులు దాటేడు. అతని కళ్ళకు ఆ కరుడుగట్టిన పాషాణ హృదయపు రాజాయే కన్పించాడు. ఖూనీ అన్నది ఆక్షణంలో భావనలో చేసేడు. ఇక క్రియలో జరగాలి; అంతే!

* * *

నాయనిని అప్పుడప్పుడావరించే ఉద్వేగమే ఇప్పుడూ ఆవరించింది; నడిపించింది. ఇదివరకు కొంతకాలం వుండి తర్వాత తగ్గిపోయింది. ఈ క్షణంలో అది చావకుండానే గమ్యస్థానం చేర్చింది. రహస్యంగా, నీడల్లోనడుస్తూ, రాజా ఇంటివారనుంచుని, ఏకిటికీ తీసివుందా అని పైకి చూసేడు.

రాజావారి ఉత్తరం చదివినప్పటినుంచి ప్రతీకారవాంఛ ఎక్కువయ్యింది. జీవహింస అన్నది రాజాకు వ్యసనమే అయ్యింది. అటువంటివాడిని రూపనామాలు లేకుండా అంతం చేయడం తప్ప లేదని తట్టింది. ఒక్క క్షమాపణ కబురు నిజంగా అతన్ని రక్షించేదే. అలా కాకుండా ఉత్తరం తలతిక్కగా రాయడంతో, మృత్యువు పిలిచినట్టే అయ్యింది. నాయనికి తెలుసు, రాజా ఏ గదిలో పడుకుంటాడో. ఇక చింపకునే, నిశ్శబ్దంలో,

"నిన్న రాత్రి ఘనం కారులో షికారుకి వెళ్లామని మీనాన్న గారికి ఎలా తెలిసిందీ?" అని అడిగాడు యిన్‌కమ్ టాక్స్ ఆఫీసరు గారి అమ్మాయిని, ఆమె 'ఫ్రెండు'
"తెలియటానికేముందీ? తిరిగొచ్చేటప్పుడు మనకారు క్రిందపడి కాలు విరగ్గొట్టుకొన్న ఆ ముసలాడు మా నాన్నగారే!" అన్నది ఆ భామ!

రాజా తలలోకి గుండును వదలడమే వుంది-

నాయనికి తెలుసు, తను రాజాని ఖూనీ చేయబోతున్నాడని. అది నిర్ణయించుకొనే వచ్చాడు. దీనివల్ల పోలీసులు, విచారణ, మృత్యుదండన, ఒకటి తర్వాత ఒకటి తన్ను ఆవరిస్తాయి. ఈ నవ్య ప్రపంచపు సరళి చూస్తే నవ్వు వచ్చింది. అదంతా, ఓ మానవనిర్ణయం, దేవుని పేరు చెప్పి హక్కు పుచ్చుకున్నట్టుగా వుంది.

"జానీని చంపినందుకే! అతన్ని చంపి, బహుశః అతనికి తెలియకుండానే, ఆ కిటికీలోనుండి దిగి, పొలాల్లోంచి ఇంటికి వెళిపోవాలి. బూట్సుల ఆనవాళ్లు పడకుండా కంకరదారిమీద వెళ్ళి పిస్తోలు కాలువలో పడవేస్తే ఎవ్వరూ అనుమానించరు......" అన్న వూహలోనే కిటికీని తెరిచేడు. లోపల చూచే ప్రవేశించాడు. రాజా ఏ గదిలో ఉంటాడో, ఆ గదివైపే నడిచాడు; పిస్తోలు చేతిలో పట్టుకుని. సావిట్లో వున్న దీపం తగ్గించే వుంది. ఎదురుగా తలుపులోంచి రాజాగది కన్పిస్తోంది. జోళ్ళని విప్పేసి మూలకునెట్టేడు.

గదిలోకి వెళ్లేడు. తోటవైపు వున్న కిటికీ బార్లావుంది. నెమ్మదిగా అడుగుల్లో అడుగులువేస్తూ, పక్కదగ్గరగా వెళ్లేడు. బ్లాంకెట్ కప్పిన ఆనవాలు ఎదురుగావుంది. తల ఎటువైపు వుందో, అన్న మీమాంసలో నెమ్మదిగా, నెమ్మదిగా చెయ్యి పెట్టేడు. బ్లాంకెట్ గుచ్చుకుంటోంది. 'ఓవేళ, రాజా లేచినా, వెంటనే' చేతిలో పిస్తోలునుంచుండి......అంగుళం, అంగుళం చెయ్యిజరిపేడు...చీకట్లో రాజా ఆకారాన్ని వెతుక్కొంటూ...పక్క కాళీగా

MONEY'S 3 GEMS

(1) Money's Model Letter-Writer & Business Correspondence Re 1/8/- (2) A Dictionary of Idioms & Phrases Re. 1/4/-. (3) Do you know who did that? As. 5. Postage extra.

A. S. MONEY & CO (A. P.),
14, Sambier St., Madras I.

వుంది! ఆశ్చర్యపడ్డాడు. తన కేమీ తెలియటం లేదు.

గదిచుట్టూరా తొందరగా చూచేడు. రాజా తను రావడంచూచి ఏ మూలైనా దాగిఉన్నాడేమో అనుకొన్నాడు. ఒక్కొక్కటే, వ్రాసుకునే బల్ల, పుస్తకాల బీరువ, బట్లపెట్టెలు, కోట్లస్టాండు కుర్చీ... అన్నీ వెదికాడు...రాజా లేనేలేడు. పైకి పారిపోయేడు?! పారిపోవడమే జరిగితే చూచి వుండేవాడే మరి...

ప్రక్క వేడిగానేవుంది. అప్పుడే మనిషి పడుకుని లేచినట్టుగా...కొద్ది క్షణాల క్రితమే వెళ్లివుండాలి.

ఎదురుగా కిటికీ తెరిచి వుంది? ఎందుకు తెరవబడాలి? నాయనికి పాలుపోలేదు. కిటికీదగ్గరగా వెళ్లి క్రిందికి చూచాడు. క్రిందనే ఓమనిషిఆకారం కుప్పకూలినట్టుగా రాళ్ళమీద వుంది. "రాజా?" నోట్లోనే అణగిపోయాయి మాటలు.

పిస్తోలు లోపల పెట్టుకొనే, ప్రక్కగానున్న నీటిగొట్టంమీదుగా క్రిందికి దిగేడు. ఆ ఆకారంవైపు వంగేడు. అది రాజాదే! తలక్రిందుగా, రక్తం మడుగులో, వికృతంగా పడివున్నాడు. అది నాయనిని భయంలో ముంచింది.

చచ్చిపోయాడా? నెమ్మదిగా చెయ్యి చొక్కా లోపలికి త్రోసి చూస్తే గుండె ఆగిపోయింది. ఆ క్షణంలో తెలియకపోయినా, ఆ కళ్ళల్లోని రక్తం, తడిసిన వళ్లు...చచ్చేడు అన్నందుకు సాక్ష్యంగా వున్నాయి.

నాయనికి భయం ఆవరించింది. ఏ మనిషినైతే చంపదలచుకొన్నాడో అతడే క్రూరంగా, చచ్చివుండిపోయేడు. మృత్యువు అన్నది ఇంత భీకరంగా వుంటుంది అంటే దేవుడిచ్చిన జీవాన్ని చంపుటకు ఇంకో జీవికి అధికారం ఎక్కడ వుందో అనిపించింది.

సుబ్బన్న "వాడి బ్రతుకే అంత...... అల్లాగే జీవిస్తాడు......" అన్న వాక్యం జ్ఞాపకం వచ్చింది. ఈ చావులో కూడ ఆ విషపు ముఖంలో శాంతత వుందన్నట్టే తట్టింది. సుబ్బన్న ముక్కల్లో అర్థం? తను అతన్ని చంపడానికే వచ్చాడు. ఇప్పుడు..

నాయని భయంతో పరిగెత్తేడు. తోట దగ్గరకు వచ్చేసరికి జోళ్ళ సంగతి జ్ఞాపకం వచ్చింది. నెమ్మదిగా తిరిగివెళ్లి జోళ్లు తొడుక్కున్నాడు. కిటికి ఇదివరకుచూచిన స్థితిలోనే అనుమానం కలగకుండా ఉంచి తోటకు అడ్డుపడ్డాడు. కొలువగట్టుకు వచ్చేసరికి పరుగే.

ఓ వంద గజాల్లో ఇల్లు వుందనగానే ఎదురుగావస్తున్న వెంకన్నకు ఢీకొన్నాడు. వెంకన్న నాయనిం జూచి "చాలా రాత్రి అయ్యిందే" అని పలకరించి వెళ్లేడు; ప్రక్కవూరి సినిమానుండి వస్తూ.

ఈ వెంకన్నను కలియడం దురదృష్టమని తిట్టుకుని ఏదో జవాబు గొణిగాడు. కాని అతనే రేపు ఇంత రాత్రి వేళ చూచేనని సాక్ష్యం ఇస్తే, బుకాయిం చెయ్యగలనన్న ధైర్యంవుంది. నిజంగా వెంకన్న గుర్తించేడా? ఎప్పుడు పలకరించనైనా లేదే! ఈ అనుమానంలో గుమ్మం తలుపుకు తలకొట్టుకున్నాడు. ఖంగారుగా పడకగదికి వచ్చి, బ్రాందీ సీసా నోటికి ఎత్తేడు.

రాత్రంతా రాజా ఎల్లా చనిపోయాడు? తనే రాజాని కిటికీలోనుండి క్రిందికి తోసేనని అనుమానపడుతారా. ఆలోచనలు... వేగు చుక్క పొడిచేవరకు ఆలోచనలు.

* * *

రెండురాత్రులు గడిచాయి. అవి కాళరాత్రులే అయ్యాయి నాయనికి. మానసిక ఆందోళనలో ప్రతీ చిన్నవిషయం భయపెట్టింది. ఆ వలుబడి ఎనిమిది గంటల్లో ముదుసలి చిహ్నాలు అతన్ని ఆవరించాయి.

సుబ్బన్నని ప్రశ్నలు వెయ్యాలనుకొన్నాడు. ఏం జరిగింది? ఏమనుకొంటున్నారు?అని. సుబ్బన్నదగ్గరకి వచ్చేటప్పుడు చూచే చూపుల పదునుకు ఆగలేక పోతున్నాడు. హృదయంలోపలికి గుచ్చేటట్టు చూస్తాడు, సుబ్బన్న.

ఆరెండోరోజు సాయంత్రమే, పక్కలు వేస్తూన్న సుబ్బన్నను, శ్రద్ధలేనట్టుగా, యధాలాపంగా—

"రాజాగారి విషయం ఏమైంది? ఏమైనా విన్నావా?"

"వెంకన్న చెప్పేడండి" తెల్లబోయాడు నాయని. సుబ్బన్నతలవైపు చూడకుండా వుండాలని ప్రక్కకు తిరిగాడు.

"ఆ రాత్రివేళ మిమ్మల్ని కందిచేలదగ్గర చూచేనన్నాడండి."

"నన్నా! పొరపడ్డాడేమో! ఆ సాయంత్రం ఇల్లు వదలందే. నాలానే ఉండే ఇంకెవరినైనా చూచేడేమో!" అనేడు. తనలో వుండే ఖంగారు తనకి తలవంపు చేస్తోంది. ఎంత ఆదరాబాదరా పడుతున్నాడో తట్టింది.

"అనవసరమైన గాలి వార్తను పుట్టించవద్దని వెంకన్నతో చెప్పు. లేకపోతే నేనే వెంకన్నని..."

"అందరితోటీ చెప్పేసేడండి."

ఉద్వేగంను వుక్కుకోలేక బాధపడ్డాడు. జీవితంలో మొట్టమొదటిసారి యుద్ధంలోకి వెళ్ళవలసిన సమయం జ్ఞాపకం వచ్చింది. ఆ రోజు ఆరాటం చిమ్మింది ఇప్పుడూ.

"నూక్కలు చుట్టూరా వున్నవాళ్లు ఎరుగుదురు. హెడ్ కానిస్టేబులు గురవయ్యకు తెలుసు. పైగా సర్కిలు, *D. S. P.* ఇవ్వాళ కారులో వస్తారుటండి."

"రాజా ఎల్లా చచ్చేడో వీళ్ళకు అనుమానం లేదా?"

"నేను వినలేదండి."

"అయితే జానీగురించి రాజాకి మనకి ఉండే దెబ్బలాట వీళ్ళకి తెలుసా?"

"నన్ను ఎవ్వరూ ఏమీ అడగలేదండి ఇంతవరకూ."

"అయితే నువ్వు అడిగినా చెప్పకేం. వింటే నన్ను కూడా అందులో కలుపుతారు" యధాలాపంగా అనాలంటే రాలేదు. తెల్లబోయేడు సుబ్బన్న. "ఇంతవరకు అబద్ధం చెప్పలేదండి. దేవుడు శిక్షిస్తాడండి. అడిగితే చెప్పకుండా ఎలా వుండగలను?"

కుర్చీలోనుండి లేచి, నాయని చిరాకుగా అటూ, ఇటూ పచారు చేశాడు. సుబ్బన్న తత్వం భీకరంగా ఉచ్చులు వేస్తూన్నట్టుంది.

"అయితే నేను రాజాని ఖూనీచేసినట్టు నువ్వు నమ్మతున్నావా?" అచేతనంగా ఉండి, నెమ్మదిగా "మీరు ఏం చెప్పలేదే" అన్నాడు సుబ్బన్న.

"నేను చెయ్యలేదు. విన్నావా సుబ్బన్నా, నాకు తెలియదు. నేను నిజంగా చంపాలనుకొని అక్కడకు వెళ్లే; ఉత్తరం చూచిన తర్వాత. కాని చచ్చే అతను అక్కడ వున్నాడు కిటికీ క్రిందుగా."

"సుబ్బన్నా! నన్ను నమ్ముతావా?"

హృదయం తేలికపడినట్టయింది సుబ్బన్నకు. 'మీరు నాతో ఎప్పుడు అబద్ధం ఆడలేదు. నేను నమ్ముతా. మొట్టమొదట అనుకున్నా..."

తలూపేడు నాయని.

"చంపడం అన్నది ఎంత క్రూరంగా శిక్షిస్తుందో చూచేరా? మీ దుర్మార్గానికి శిక్ష అనుభవించేరుగా."

"శిక్షా!"

"మీ మనస్సు మిమ్మల్ని కాల్చేయలేదూ? అదే!"

"సుబ్బన్నా! ఎవరైనా ప్రశ్నిస్తే చెప్పకూ...జానీసంగతీ, నేను వెళ్ళడం అదీని. ఇంతకంటె చిన్నచిన్న విషయాలకే ప్రభుత్వం మనుష్యుల్ని ఉరితీసింది. అయినా నేను ఖూనీ చేయలేదు."

సుబ్బన్న వెళ్ళడం నాయనికి కొంత తేలిక నిచ్చింది. అతను చెప్పిన శిక్ష సమంజసంగానే వుంది. తను ఓ విధంగా దోషి! మానసికంగా రాజాని ఖూనీ చేసేడు. అయినా అది క్రియలో లోపించింది. దీనికి ప్రభుత్వం తన్ను శిక్షిస్తుందా?

## "బుద్బుదం"

వాళ్లు తను రాజా గదిలోకి వెళ్లేనని గుర్తిస్తారా? తనకి ఉరిశిక్ష విధిస్తారా? సుబ్బన్న చెప్పకుండా వుంటాడా? సందేహాలు పిచ్చివానిగా చేసేయి. ఆరాత్రి నిద్ర రానే రాలేదు. ఊహాల్లో జరిగిన కాలంలో విన్న, శిక్షింపబడిన ఖూనీలు, వాటి పరిణామాలు జ్ఞాపకానికి వచ్చేయి.

తెల్లవారుజామునే కన్ను మూగన్ను అయ్యింది. ఉలిక్కిపడి క్రింద చప్పుడు విని లేచాడు. తనకి నల్లగుడ్డలు కట్టినట్టు, ఉరిత్రాడు తగిలించినట్టు కలలుగన్నాడు.



# మీరు ఖర్చుపెట్టిన డబ్బుకు ఈవిధములుగా డాల్డా వనస్పతి పూర్తిగా లాభము గలుగజేయును



వంటకు సర్వోత్తమమైనది

మిక్కిలి తక్కువ ఖర్చు

శక్తికి ఇంతకంటె మేలైనది వేరులేదు




రుచికరమైన అమృతిని ఏలాగు తయారుచేయుట?
ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి:
ది డాల్డా అడ్వైజరీ సర్వీస్
పోస్ట్ బాక్సు నంబరు ౩౫౩, బొంబాయి 1

వాచ్చుగుణమును మరియు మీ డబ్బుకు పూర్తి విలువను పొందుటకు డాల్డాను వాడండి. అది ప్రతివిధ ఆహారమునుండి రుచిని తీసుకొనివచ్చును. ఈవేళే డాల్డాను కొనండి. అది సీలుచేయబడిన డబ్బాలో శుద్ధముగాను, క్రొత్తగాను మరియు ఆరోగ్యకరముగాను ఉండును. దానిని వాడుటవలన ఖర్చు మిక్కిలి తక్కువకూడ.




# డాల్డా

10పౌన్లు, 5 పౌన్లు, 2 పౌన్లు మరియు 1పౌను టిన్నులలో దొరకును

HVM. 188A-X52 TL

మేడమెట్లు ఎక్కుతున్నాడు. సుబ్బన్న తలుపు దగ్గిరగావచ్చి, "బాబుగారూ! డి. యస్. పి. సుదర్శన్ వచ్చేరండి." అన్నాడు. జరగవలసిందే జరిగిందన్నమాట. లేచేడు ఉలిక్కిపడి. "సావిట్లో కూర్చోబెట్టు" హృదయ స్పందనం ఎక్కువై మాట తడబడింది. తను ఎంత క్రూరంగా ఇరుక్కొన్నాడో!

చొక్కా తొడుక్కొని, మెట్లు దిగుతూ క్రిందికి చూచేడు. కొంజాలో పోలీసులు నించుని మాట్లాడుతున్నారు. శరీరం వణికింది. ఓసారి గదిఅంతా ఆఖరిసారి అన్నట్టు చూచుకొని దిగాడు.

నమస్కారాలు అయింతర్వాత, ఎఱ్ఱగా శ్వేదస్నంలో వున్న అధికారి సుదర్శన్ "నేను, మీ పొరుగు రాజాగారి మృతిసందర్భంలో వచ్చేను" అని ఉపక్రమించేడు.

తలూపేడు నాయని.

"మీరిద్దరు స్నేహితు లనుకుంటాను."

"అంత ఎక్కువగా కాదు. ఆయన తెలుసును."

"ఆఖరుసారిగా ఆయన్ని మీరు ఎప్పుడు చూసేరు."

"ఆయన్నా......ఓపక్షం దినాలక్రితం అనుకుంటా."

"అయితే మీ ఇద్దరి మధ్య ఎక్కువ జోక్తి లేదా?"

నాయనికి అబద్ధాలో పెదిమ ఒణికింది. దాన్ని నొక్కిపెట్టినా కదులుతున్నట్టే వుంది. "ఆయనకు నేను ఎప్పుడూ స్నేహితుణ్ణి కాదండి. ఎప్పుడూ ఆయనతో స్నేహం కల్పుకోవాలని ఉండేది కాదు. ఒక్కటి—ఆయన నాకు పడోసీ. అంతే!"

సుదర్శన్ నవ్వేరు. నాయనికి గుండెలు శేజారయ్యేయి.

"అయితే ఆ చనిపోయిన రోజున రాజావారు మీకు ఉత్తరం వ్రాసేరు నిజమేనా"

ఉలిక్కిపడ్డాడు నాయని. ఎవరో వుత్తరం తీసుకువచ్చినవారు చెప్పేవుంటారనుకొన్నాడు.

"ఔను. అది, అదైనా చిన్నవుత్తరం. నిజం చెప్పాలంటే చాలా చిన్న వుత్తరం"

సుదర్శన్ తలూపుతూ "దాన్ని మీరు చింపేసేరా?"

"ఔను" ఈ ప్రశ్న వెయ్యడానికి ఎక్కడ చిల్లు పెడుతున్నాడో అర్థం కాలేదు నాయనికి. ఆశ్చర్యం కల్గింది.

"రాజావారు మీ కుక్కని చంపినట్టున్నారు. దానికి మీరు చాలా ద్వేషించినారు కాబోలు."

కళ్ళప్పగించే "ఊ" అన్నాడు. లోపలోపల సుబ్బన్న రహస్యం వెల్లడి చేయకుండా వున్నాడా? దేవుడు తనకు ఆ విషయంలో సహాయం చెయ్యాలని ప్రార్థించాడు.

జేబులోనుండి కాగితం ఒకటి తీస్తూ "చూచారా నాయనింగారూ! ఆవుత్తరానికి నకలు ఇది. అద్దుకాగితంమీద వుంది." చూపించేడు.

అది చూచి నాయని ఏదైనా చెప్పాలనుకొన్నాడు. ముఖంలో రక్తం తెల్లబడిపోయి మాట్లాడలేక భయంలో చిన్నశబ్దం మాత్రం చేసేడు. సుదర్శన్ నవ్వేడు. ఇది "ఇంకా ఈతనికి ఎంత తెలుసు" అన్న ఆందోళన కల్గించి నాయనిని అచేతనుణ్ణి చేసింది.

"నాయనింగారూ! మీరు ఒక్క ప్రశ్నకు సమాధానం చెప్పాలి. ఒక్కటే నన్ను అర్థంకాని ఆశ్చర్యంలో ముంచుతోంది. దానికి మీరు చెప్పగలరనుకొంటున్నాను. అయితే మీరు ఆరాత్రి రాజావారి గదిలో ఏం చేసేరో చెప్తారా?" సుదర్శన్ కళ్లు నాయనికళ్ళని గ్రుచ్చినట్లు చూచేయి:

"అది పచ్చి అబద్ధం, క్రూరమైన అనుమానం, నేనెప్పుడూ రాజావారి ఇంటి-" నాయని నిలదొక్కుకోలేకపోయాడు.

"అయితే నాయనింగారూ! మీరు మర్చిపోయారేమో! ఆ సాయంత్రం మీ తుపాకీతో కాలువగట్టువరకు వెళ్ళేరు. అది ఆయన వ్రాసినవుత్తరమే సాక్ష్యము చెపుతోంది. పైగా మీసుబ్బన్న రాజావారికి అపాయంగురించి చెప్పడానికి అక్కడకు వచ్చేడని వాళ్ళ నౌకరు చెప్పేడు."

నాయని చేతులు అచేతనంగా పీకమీదికి వెళ్ళేయి. పచ్చి వెలక్కాయ గొంతున పడ్డట్టు అయ్యింది. ఊపిరితీసుకోటానికి భయం, ఒళ్లంతా చెమటలు పోసేయి.

"ఆ సాయంత్రం రాజావారి వుత్తరం మీకు వచ్చింది. తరువాత మీరు మీ ఇల్లు వదిలారు. పొలాలకు అడ్డుపడి, రాజావారి

(56- వ పేజీ చూడండి)

# అదీ ఆవిడగారి ఆజ్ఞే!

అనంగనంగా ఒక ఊరిలో ఒక రాజున్నాడు. ఆరాజుకి ఒకనాడు "భార్యలమాట ప్రకారం భర్తలు నడుచుకొంటున్నారా; లేక భర్తల మాట ప్రకారం భార్యలు నడుచుకొంటున్నారా?" అనే గొప్ప సందేహం కలిగింది. వెంటనే మంత్రిని పిలిచి ఆమాట అడిగాడు. మంత్రి చేతులు జోడించి, "ప్రభూ! ఈ ప్రపంచంలో మగవాడై పుట్టినవాడు ప్రతివాడూ, భార్య చెప్పినట్లు నడుచుకో వలసిందే! వేరే గత్యంతరం లేదు." అన్నాడు.

రాజుగారికి కోపం వచ్చింది. "ఆడవాళ్ల మాటలువినే మగవాడు వాడేంతటి మగవాడు! ఛీఛీ!!...ఈవిషయం పరీక్ష చేయాలి" అన్నాడు "చిత్తం" అన్నాడు మంత్రి.

రాజుగారొకనాడు తన రాజ్యంలోనున్న పెండ్లిఅయిన మగవారినందరినీ పిలిపించి వరుసగా నిలబెట్టి "మీలో మీ భార్యలమాట ప్రకారం నడుచుకొనే వారంతా నాకుడిచేతి వైపుకువచ్చి నిలబడండి. లేనివారంతా నాయెడమచేతి వైపుకు వచ్చి నిలబడండి. మీరందరూ యేటో ఒకవైపు వచ్చి నిలబడాలి. ఎటూ కాకుండా నిలబడితే మాత్రం ఉరిశిక్ష తప్పదన్నాడు."

అందరూ గొఱ్ఱెల మందల్లా, రాజుగారి కుడిచేతి వైపు నిలబడ్డారు. ఒక్కడు మాత్రం యెడమచేతి వైపు నిలబడ్డాడు. ఆతనిని చూచేసరికి రాజుగారికి అంతులేని ఆనందం కలిగింది—'నారాజ్యంలో స్వంతబుద్ధిని ఉపయోగించే వాడొక్కడైనా వున్నాడు గదా' అని!

వెంటనే అతనినిపిలిచి, "ఏమోయ్! అంతా నాకుడిచేతి వైపున నిలబడితే, నీ వొక్కడివీ యెడమచేతి వైపున నిలబడ్డావేం? నీ భార్యమాటలు బొత్తిగా వినవా?" అని అడిగాడు.

"ఎందుకు వినుస్వామీ! ఇక్కడకు వచ్చేటప్పుడు నాభార్యే, గుంపుతో కలవక యెడంగా వుండమని చెప్పిందండీ! అది చెప్పినట్లు చెయ్యకపోతే మరి కూడెట్టదండీ!" అన్నాడు, ఆ దురదృష్టవంతుడు!

శ్రీమతి కొ - లోపాముద్రమ్మ.

# ★ దత్తత ★

ఒదినకూడా దూరమైంది..." ఇక మాట్లాడలేకపోయాడు. కంఠం గద్గదికమైంది.

శాంతమ్మ ఆశ్చర్యంగా దగ్గరకొచ్చి నిలబడింది.

ఆ వాలుకుర్చీలో చంద్రయ్య కూలబడి ముఖం చేతులతో కప్పుకొన్నాడు.

"అజేంపని బాబూ"

ఈ మాటలు శాంతమ్మ అంది.

ఈ విషయాన్నంతా గమనిస్తున్న రవి ముక్కు పెట్టి ఏడుస్తున్నాడు.

వెంకమ్మ అంత నీర్సంతో నూ - కర్ర చేతిలో ఉండగానే రవిని చంక నేసుకుని ఊరడిస్తూ దొడ్డివైపునకు తీసుకపోయింది. ఆరోజు చంద్రయ్యలో మార్పు శాంతమ్మను విస్మితురాలుగా చేసింది.

భోజనానికని పిలచిన ఒదినగారి ఆహ్వానాన్ని కూడా తిరస్కరించకుండా వెళ్ళి ఆకుదగ్గర కూర్చున్నాడు. అతను భోజనం చేస్తున్నంతసేపూ శాంతమ్మ కొంత దూరంగా ఎదురుగానే కూర్చుంది.

తనపై చంద్రయ్య హృదయంలో ఎలాంటి ప్రేమాభిమానాలున్నాయో శాంతమ్మ ఈరోజు ఎక్కువగా అర్థం చేసుకుంది. ఆ మధురభావనే, అవిరామ గతితో ఆమె హృదయంలో ప్రవహిస్తోంది. భోజనమైన తర్వాత చంద్రయ్య లేచి, చేతులు కడుక్కొని, కండువా పైన వేసుకుంటూ "వెళతా ఒదినా" అన్నాడు.

"కాస్సేపుతాళి మెల్లుదువుగాని యిప్పుడేగా భోజనం చేసింది."

"అయినా పరవాలేదు..." రెండు అడుగులు వేసి "ఇక రాను - ఏదన్నా కష్టం వచ్చినప్పుడు నన్ను మర్చిపోకు...తప్పులుంటే క్షమించు" గుమ్మందాటి వెళ్ళిపోయాడు.

శాంతమ్మ స్తబ్ధురాలై అలాగే నిలబడిపోయింది. ఈ ఆఖరిమాటలు అతని హృదయంలో ఉన్న తీరని వ్యథను వ్యక్తం చేసేయి. తానే ఆ క్షమాపణ కోరుకోవాలనుకుంది శాంతమ్మ. . ఆ అవకాశాన్ని అతనే తీసుకొని చేయని నేరానికి క్షమాపణ కోరి వెళ్ళిపోయాడు.

(ఇంకావుంది)

పంతులు:- అబ్బాయిలూ! కాలం వ్యర్థం చేయక పరీక్షకు అన్ని పాఠాలూ చదవండి.

విద్యార్థి:- "అన్ని" పాఠాలూ చదవడంవల్ల కాలం వ్యర్థమండీ. దయుంచి పరీక్షకిచ్చిన వేవో చెప్పండి.

శ్రీ అరిగెల రామారావు,
రాజమండ్రి.

(11-వ పేజీ తరువాయి)

ఇంటికివచ్చి, కిటికీలోనుండి లోపలికి ప్రవేశించారు. తలుపులు ఆ నవాళ్ళు ఉండనేవున్నాయి. గుమ్మందగ్గర జోళ్ళని విడచి, పడకగదిలోకి వెళ్లేరు. లోపలికి వెళ్ళేటప్పుడు మీరు తలుపుమీద గట్టిగా గీచేరు. అది మీరివాల్వరుతో అయివుంటుంది. నీటిగొట్టంమీద, పక్కదుప్పటిమీద, బురదచేతి ముద్దరలు అంటాయి. పైగా రాజావారిచొక్కామీదకూడాను."

"ఆయన పక్కమీద లేను. పక్క ఖాళీగానే వుంది. కిటికీలోనుండి ఇదివరకే క్రింద పడివున్నాడు. నేను భగవంతుని సాక్షిగా చెపుతున్నా" కుర్చీలోనుండి లేచి గట్టిగా అరిచేడు.

"కంగారు పడకండి, నెమ్మది. రాజావారు ప్రక్కమీద వుండగానే మీరు గుండెల్ని మూచారనడంలేదు. ఆయన ఎలా చచ్చేరో మాకు తెలుసు."

"మీకుతెలుసా ?" నిజంగా అది ఒక పెద్దపొలికేకే.

ఆ కిటికీ పరిసరాలుగల ఫోటోని తీస్తూ "మాచేరూ, గోడకు అంటించిన రంగు కాగితంముక్కల లోపమే మమ్మల్ని కారణం గ్రహించేటట్టు చేసింది. వాళ్ళ నౌకరు చెప్పేడు - అప్పుడప్పుడు రాజావారు ఊపిరితీసుకోడంలో బాధపడేవారని. చూచారా, ఆ చిన్న చిన్న రక్తపు చుక్కలు, అవి ముక్కులోనుండి పడ్డవే. ఊపిరితీయడం కష్టం అయ్యింది కనుకనే ప్రక్కనుండిలేచి, కిటికీ తెరిచారు ; గాలి వస్తుందని. పైగా ఆరాత్రి ఎక్కువగా తాగివున్నారేమో తూలడంవల్ల క్రింద పడిపోయారు."

"అయితే, నన్ను అనుమానించటం లేదన్నమాట" నాయనిమాటలు, కాళ్ళు చేతులు కట్టివదలినవాడి కదలికలాగే, ఒక్కుమ్మడి వచ్చాయి.

"మిమ్మల్నా...ఖూనీ కాదు - లేదు. అయినా మీరు నిజం చెప్పండి. మనం అందరంకూడా___"

"నిజంగా నేను అతన్ని" గొంతులోనుండి వచ్చింది.

"చంపాలనే వెళ్లేరు" సుదర్శన్ అందించాడు. నాయని తలూపి కుర్చీకి ఆనుకుపోయ్యాడు.

"శ్రమకి కృతజ్ఞత. దాన్నిగురించి ఇక మీరు వినరు...చెప్పి మననంచేసుకోకండి. నా అభిప్రాయంలో ఖూనీచేయాలన్న అభిప్రాయమే చాలు, చేసినంత ఫలము ఇస్తుంది. నిజంగా, మీరెంత బాధపడ్డారో తెలుస్తోంది." సుదర్శన్ శెలవు పుచ్చుకొని వెళ్ళేడు.

కుర్చీలో "వెంకటేశ్వరస్వామీ ! నమస్కారాలు" అంటూ కుప్పకూలిపోయాడు, దివాన్ బహదూర్ నరసింగనాయనింగారు.

("ఆంగ్లకథ ఆధారంతో") ★

## దాంపత్య రహస్యము
తెలుగు భాష

ఇది ప్రాచీన అసలు కొక్కోక గ్రంథము. ఫోటోలతో 254 పుటల పుస్తకం. వెల: రు. 2-0-0 పోస్టుఖర్చులు ప్రత్యేకం. S. చంద్రభాను & కో. 7 వీటు, జి. టి. మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu ChettySt, Madras